**28–02–2020**

**పోలవరం**

- పోలవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించిన సీఎం శ్రీ వైయస్.జగన్
- స్పిల్ వే, కాఫర్ డ్యాం పరిశీలన
- 2021 జూన్‌నాటికి ప్రాజెక్టును పూర్తిచేయడంపై అధికారులు, ఇంజినీర్లకు మార్గనిర్దేశం చేసిన సీఎం
- ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికపై అధికారులతో నిశితంగా మాట్లాడిన సీఎం
- ప్రాజెక్టు పరిశీలన తర్వాత అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్ష
- పోలవరం ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యమైంది: సీఎం
- జూన్ 2021 నాటికి ప్రాజెక్టు పూర్తికావాలి: సీఎం
- ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: సీఎం
- 2021 సీజన్‌కు అందుబాటులోకి తీసుకు వస్తేనే ప్రయోజనకరంగా ఉంటుంది: సీఎం
- దీనివల్ల నీటిని అందించడానికి వీలుంటుంది: సీఎం
- గతంలో ప్రణాళిక లోపం, సమన్వయ లోపం, సమాచార లోపం ఉంది: సీఎం
- దీనివల్ల గత సీజన్‌ను కోల్పోయాం, ఈసారి అలాంటి పరిస్థితి రాకూడదు: సీఎం
- జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కూడా పనులు జరగాలి: సీఎం
- ఈ పనులు జరగడానికి ఉన్న అడ్డంకులపై దృష్టిపెట్టాలి: సీఎం
- ఎట్టి పరిస్థితుల్లోనూ స్పిల్‌వే పనులు జూన్ కల్లా పూర్తికావాలి, అదేవేగంతో అప్రోచ్ ఛానల్‌కూడా పూర్తికావాలి: సీఎం
- స్పిల్‌వేను జూన్‌నాటికి అందుబాటులోకి తీసుకు వస్తే... నదిలో నీటిని స్పిల్‌వేమీదుగా తరలించే అవకాశం ఉంటుంది: సీఎం
- అదే సమయంలో జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరుల్లో ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం పనులు జరగాలంటే.... కాపర్ డ్యాంలో ఇప్పుడున్న ఖాళీలను కూడా భర్తీచేయాల్సి ఉంటుంది: సీఎం

- కాఫర్ డ్యాం పనులు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేయాల్సి ఉంటుంది: సీఎం
- మరోవైపు కాపర్ డ్యాం పూర్తిచేసేసరికి ముంపు పెరుగుతుంది: సీఎం
- ముంపు ప్రాంతాలనుంచి ప్రజలను తరలించాల్సి ఉంటుంది: సీఎం
- ఈ పనులు ఆ రోజునుంచి ప్రారంభిస్తే ఉపయోగం ఉండదు: సీఎం
- సహాయ పునరావాస పనులపై ఇప్పటినుంచే దృష్టిపెట్టి ఆ పనులను ప్రారంభించాలి: సీఎం
- పనుల డిజైన్లు అనుమతుల్లో ఆలస్యం కాకుండా ఉండాలంటే.. దీనిపై ప్రత్యేకమైన దృష్టిపెట్టాలి: సీఎం
- వీటి ఫాలో అప్‌కోసం, సత్వరంగా అనుమతులు తెప్పించుకోవడం కోసం ఢిల్లీలో ఒక అధికారిని ఉంచండి: సీఎం
- డ్రాయింగులు, డిజైన్ల అనుమతికోసం, లైజనింగ్‌కోసం ఒక అధికారిని పూర్తిగా పెట్టండి : సీఎం
- స్పిల్‌వే ఛానల్‌లో మొన్నటి వరద కారణంగా... బాగా సిల్ట్ పేరుకుపోయింది. దీనివల్ల ఎక్కడ కాంక్రీట్‌చేశారు, ఎక్కడ చేయలేదన్నది గుర్తించడం చాలా కష్టంగా ఉంటుంది. తర్వాత కాలంలో ఈ సిల్ట్ మరింతంగా పెరుగుతుంది. దీనికోసం సరైన పరిశోధన చేసి.. ఎక్కడ కాంక్రీట్ చేశారు, ఎక్కడ చేయలేదన్నదీ ఇప్పుడే గుర్తించాలి: సీఎం
- పనులు వేగంగా జరగడానికి ఇది ఉపయోగపడుతుంది: సీఎం
- గతంలో అప్రోచ్ ఛానల్ కూడా చేయకపోవడంవల్ల.. ఈ సిల్ట్ వచ్చి పేరుకుపోయింది: సీఎం
- కుడి, ఎడమ కాల్వలను  అనుకున్న లక్ష్యంలోగా వినియోగంలోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకోవాలన్న సీఎం
- రెండువైపులా టన్నెల్ తవ్వకం పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న సీఎం
- జూన్‌కల్లా రైట్‌మెయిన్‌కెనాల్ కనెక్టివిటీ పూర్తవుతుందన్న అధికారులు
- రైట్ మెయిన్‌కెనాల్ టన్నెల్‌లో లైనింగ్ కూడా పూర్తవుతుంది
- జూన్‌కల్లా తప్పకుండా నీరు పోయేలా ఏర్పాటు చేయాలన్న సీఎం
- ఎడమకాల్వ కనెక్టివిటీకి సంబంధించి రెండు ప్యాకేజీల్లో పనులు నడుస్తున్నాయన్న అధికారులు
- టన్నెల్‌తోపాటు ఎడమ కాల్వ పనులు కూడా వేగవంతంగా అయ్యేలా చూడాలన్న సీఎం

- మళ్లీ నీరు వచ్చి గండ్లు పడే పరిస్థితులు ఉండకూడదని అధికారులకు ఆదేశాలు
- అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు ముందుకు సాగాలంటే మనకున్న సమస్యలు, అడ్డంకులు ఏంటి? అన్నవాటిని గుర్తించాలని అధికారులకు సీఎం ఆదేశం
- జూన్ నుంచి అక్టోబరు వరకూ పనులు ఆగిపోకుండా ఉండాలంటే.. ఏయే పనులు కావాలి, వాటికి సంబంధించిన ఏం అనుమతులు కావాలి, ప్రాధాన్యతా క్రమంలో ఏం చేయాలన్నదానిపై ఒక జాబితా రూపొందించుకుని ఫోకస్‌గా ముందుకు పోవాలన్న సీఎం
- స్పిల్‌వే ముందరి భాగంలో నిర్మించాల్సిన బ్రిడ్జిపైనా సీఎం పర్యటనలో చర్చ
- ఈ బ్రిడ్జిని ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాంతో అనుసంధానించేలా డిజైన్
- తద్వారా నాలుగు వరుసల రహదారి ఏర్పడుతుందని సీఎంకు వెల్లడి
- డిజైన్ ఖరారుచేసి ఆమేరకు పనుల విషయంలో ముందుకు వెళ్లాలన్న సీఎం
- వైయస్సార్ గేట్ వేగా బ్రిడ్జికి పేరుపెట్టాలంటూ ప్రతిపాదన
- పోలవరం ముంపు ప్రాంతాల్లో సహాయ పునరావాస కార్యక్రమాలపైనా సీఎం సమీక్ష
- కాపర్‌డ్యాంలో ఇప్పుడున్న ఖాళీలను పూర్తిచేస్తే గోదావరిలో 41.15 మీటర్ల మేర నీరు నిల్వ ఉంటుందని తెలిపిన అధికారులు
- దీనివల్ల వెంటనే 17వేలకుపైగా కుటుంబాలను తరలించాల్సి ఉంటుందన్న అధికారులు
- ఆమేరకు సహాయ పునరావాసాల పనులపై ముందుకు వెళ్లాలన్న సీఎం
- ప్రాధాన్యతా క్రమంలో తరలించాల్సిన వారి వివరాలు సిద్ధంచేసుకోవాలన్న సీఎం
- ఆర్ అండ్ ఆర్ పనుల కోసం ఒక ప్రత్యేక అధికారిని పెట్టామన్న సీఎం
- ఫిర్యాదులు ఉండకూడదు, మానవతా దృక్పథంతో ఉండాలని అధికారులకు స్పష్టీకరణ
- ఒక రూపాయి ఎక్కువ పెట్టినా పర్వాలేదని, ముంపు బాధితుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలని స్పష్టంచేసిన సీఎం
- యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడానికి అవసరమైన డబ్బును అందుబాటులో ఉంచుతామన్న సీఎం
- 35 కాంటూరులో కూడా 6 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి

- ఈ 6 గ్రామాలను తరలించాల్సి ఉంటుందని తెలిపిన అధికారులు
- దేవీపట్నం మండలంలో 6 గ్రామాలను తక్షణం తరలించాల్సి ఉంటుందని,
- భద్రాచలంలో మూడోవిడత ప్రమాద హెచ్చిరిక వస్తే ఈ గ్రామాలు మునుగేవని, ఇప్పుడు మొదటి ప్రమాదహెచ్చరిక వస్తేనే మునిగిపోతున్నాయని తెలిపిన అధికారులు
- ఆమేరకు సహాయపునరావాస పనులకు సిద్ధంకావాలన్న సీఎం
- పునరావాలస కాలనీల్లో పనులకు అవసరమైన డబ్బు విడుదలచేస్తామన్న సీఎం

-------------